
# సూర్య


www.suryaa.com

17వ వసంతంలోకి





గ్రేటర్ హైదరాబాద్



శుక్రవారం 15 డిసెంబర్ 2023 : పేజీలు 9


## సిపి కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డికి
# అభినందనలు

### పుష్పగుచ్ఛం అందజేసిన నగర పోలీస్ అధికారులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃహైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కొత్తకోట శ్రీనివాసరెడ్డిని ఆయన కార్యాలయంకు నగర అదనపు కమీషనర్ విక్రమ్ సింగ్,స్పెషల్ బ్రాంచ్ అదనపు కమీషనర్ పి.విశ్వప్రసాద్,జాయింట్ సి.పి. అడ్మిన్ జె. పరిమళ హనా నూతన్,జాయింట్ సి.పి.గజారావు భూపాల్,వెస్ట్ జోన్ డి.సి.పి. జోయెల్ డేవిస్,డి.సి.పి. సిట్ టి. రాధేష్ మురళిలు వెళ్ళి ప్రత్యేకంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలిపారు.

## పాఠాలు చెప్పని ప్రొఫెసర్‌కు
# జీతం ఎందుకు ?



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :శంకర్ దాదా ఎంబిబిఎస్ సినిమాలో నకిలీ వైద్యుని లీలలు చూసాం, కానీ రామ్ కోటిలోని శ్రీ త్యాగరాజ ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో పాఠాలు చెప్పకుండా, కళాశాలకు రాకుండా ఓ సీనియర్ ప్రొఫెసర్ జీతం కోసం కళాశాల ప్రిన్సిపల్ ను, అకౌంట్ ఉద్యోగులను వేధిస్తున్నట్లు తెలియ వచ్చింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం... ఇతను ఈ కళాశాలకు కొంతకాలం ఇంచార్జ్ ప్రిన్సిపల్ గా కూడ వ్యవహరించినట్లు వినికిడి. కానీ తను పర్మినెంట్ ప్రిన్సిపాల్ వచ్చాక బోధనావృాఎత్తిని చేపట్టమని అధికారిక ఉత్తర్వులు ప్రభుత్వము నుండి వెలువడ్డాయి. కానీ తాను మాత్రం కళాశాలకు నూతన ప్రిన్సిపాల్ వచ్చాక ఆగస్టు 22 నుంచి సెప్టెంబర్ 16 వరకు మెడికల్ లీవ్ లో ఉన్నట్లుగా ఆధారాలు చూపి నెల జీతం తన ఖాతాలో వేసుకున్నట్లు సమాచారం. ఆ తరువాత సెప్టెంబర్ 16 నుంచి కళాశాల ప్రిన్సిపల్ కు ఎటువంటి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్ ఓ సి)గాని, సంబంధిత ఉన్నత అధికారుల నుంచి రిటర్న్ ఉత్తర్వులు కానీ ఇవ్వకుండా విధులకు గైర్హాజరవుతూ విద్యార్థులకు ఎటువంటి పాఠాలు బోధించనట్లు గా విస్వసనీయ సమాచారం. ప్రిన్సిపల్ కారణం అడిగితే ఉన్నత అధికారుల అనుమతితో ఇతర కళాశాలలో పనిచేస్తున్నట్లుగా బొంకుతున్నట్లు తెలిసింది. అయినప్పటికీ సెప్టెంబర్ 16 నుండి గడిచిన రెండు నెలల కాలానికి తనకు జీతం వచ్చేలా చూడాలని సదరు ప్రిన్సిపల్ పై ఒత్తిడి తెస్తున్నట్లుగా పలువురు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మాత్రం పనిచేయని కాలానికి తాను జీతం చెల్లిస్తే ప్రభుత్వానికి తాను బాధ్యుడిని కావలసి ఉంటుందని వెల్లడించినట్లు తెలిసింది. అయినప్పటికీ సదరు ప్రొఫెసర్ ఉన్నత అధికారుల ద్వారా ప్రిన్సిపల్ పై ఒత్తిడి తెస్తూ, పనిచేయకున్నా తనకు జీతం చెల్లించాలని కార్యాలయంలోని సిబ్బందిని , ప్రిన్సిపల్ ను బెదిరిస్తున్నట్లు తెలియ వచ్చింది. అంతేకాకుండా తను ఇంచార్జిగా ఉన్న కాలంలో ఇంక్రిమెంట్స్, ఈయల్స్, ఈ ఓల్స్ పేరిట మూడున్నర లక్షల జీతాన్ని 9 ఏళ్ల కాలంలో కాజేసినట్లు కూడా సమాచారం అందింది. కనుక పనిచేయకుండానే వేతనాలు తీసుకోవాలని చూస్తున్న ఇతని అక్రమాలపై సంబంధిత విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

# బైరామల్ గూడ ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్:ఎస్.ఆర్.డి.పీ.పనుల్లో బాగంగా ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో బైరామల్ గూడ నందు లూప్ ఆకారంలో నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులు తుదిదశకు చేరుకున్నాయి. గురువారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పలువురు అధికారులచే కలిసి ఫ్లై ఓవర్ సిగ్నల్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ఎస్.ఆర్.డి.పీ.నిర్మాణాల్లో అరుదైన ప్రాజెక్ట్ అతి త్వరలో అందుబాటులోకి రావడం జరుగుతుంది అని తెలిపారు.ఔటర్ రింగు రోడ్డు తరహాలో ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో బైరామల్ గూడలో లూప్ ఆకారంలో నిర్మాణం జరుగుతుంది అని తెలిపారు.స్థానికంగా ట్రాఫిక్ సుడిగుండాలకు శాశ్వత పరిష్కారంగా,వాహన దారులకు బహు ప్రయోజనాలతో దాదాపు 135 కోట్ల రూపాయలతో నిర్మాణానికి శ్రీకారం చుట్టగా వచ్చే సంక్రాంతి వరకు అందుబాటులోకి తెచ్చేందుకు ఇంజనీర్లు పనులు వేగవంతంగా జరుగుతుంది అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 47 ప్రాజెక్టుల్లో బాగంగా 36 ప్రాజెక్టులు అందుబాటులోకి రావడం జరిగింది అని తెలిపారు.బైరామల్ గూడ సెకండ్ లెవల్ ఫ్లై ఓవర్ తో పాటు రెండు లూప్స్ సైతం ప్రత్యేక నిర్మాణాలుగా నిలువనున్నాయి అని తెలిపారు.ఎల్.బి.నగర్,చంపాపేట,సాగర్ రింగ్ రోడ్డు మార్గాల వైపు వెళ్లేందుకు గాను ఈ లూప్ లైన్స్ ఎంతగానో దోహదపడతాయి అని తెలిపారు. కార్యక్రమంలో లింగోజిగూడా డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు,ఎస్.ఈ.రవీందర్ రెడ్డి, ఈ. ఈ. రోహిణి, డీ.ఈ.కార్తిక్,ఏ.ఈ.పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లోని 181 ఎకరాల భూములు
# హెచ్ఎండిఏవే

- భూ అక్రమదారుల పిటిషన్ డిస్మిస్ చేసిన హైకోర్టు
- నవంబర్ 18న తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు డివిజన్ బెంచ్
- గురువారం (14వ తేదీన) తీర్పు వెల్లడించిన హైకోర్టు
- రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ఎండిఏ ఉన్నతాధికారుల చొరవతో కేసు గెలిచిన హెచ్ఎండిఏ

హైదరాబాద్ మేజర్ న్యూస్( సిటీ ప్రతినిధి) :

తప్పుడు భూరికార్డు సృాఎష్టించిన ప్రభుత్వ భూములను ఆక్రమించిన అక్రమార్కుల తీరును రాష్ట్ర హైకోర్టు తప్పు పట్టి వారి రిట్ పిటిషన్ ను డిస్మిస్ చేసింది. ఆ భూములు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ)కు చెందుతాయని గురువారం (14వ తేదీన) తీర్పు ఇచ్చింది. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హెచ్ఎండిఏకు ఉన్న 181 ఎకరాల భూముల్లో దాదాపు 50 ఎకరాల భూమిని కబ్జా చేసేందుకు గత కొన్ని రోజులుగా కొందరు ప్రయత్నించారు. సంబంధంలేని సర్వే నెంబర్ల ను చూపి హెచ్ఎండిఏ ఆధీనంలో ఉన్న భూముల్లో పొజిషన్ కోసం ప్రయత్నించారు. మిగతా 3లో

## ఫిర్యాదులను పట్టించుకోని
# టౌన్ ప్లానింగ్ అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి ఫ్లై ఓవర్ పక్కనే మజిద్ పక్కనే పరిమితులను మించి నిర్మిస్తున్నారని అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేస్తే అధికారులు మాత్రం ఎన్నికల హడావిడి ఉన్నదని తప్పు కుంటున్నారు. నిర్మాణం రాతికి రాత్రి వెలిసింది కాదు అంట టౌన్ ప్లానింగ్ అధికారుల అండతోనే నిర్మిస్తున్నారు అన డానికి ఈ నిర్మాణం నిదర్శనం. ఈ నిర్మాణంపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిప్యూటీ కమీషనర్ ను ఫిర్యాదు చేస్తే సంబంధిత అధికారి మాత్రం మేము దానికి నోటీస్ ఇచ్చామని, అతను బీఆర్ఎస్ నాయకుల సంబంధిత వ్యక్తి అని చెప్పడం విశేషం. అధికారులు నాయకుల పేరు చెప్పుకొని డబ్బులు దండుకుంటున్నారని తెలియకనే తెలుస్తున్నది. అధికారులే నాయకులకు వత్తాసు పలుకుతున్నారు. ఇప్పటికైనా డిప్యూటీ కమీషనర్ గారు ఈ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## హయత్ నగర్ పాత రోడ్‌లో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం

### - కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి





హయత్ నగర్ మేజర్ న్యూస్:హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి గురువారం మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్లోని అనుమగల్ లో పర్యటించారు. ఈ సందర్బంగా బస్తీ వాసులు రోడ్డు వెడల్పు లేకపోవడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలపడం తో, స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని బస్తీ వాసులకి హామీ ఇచ్చారు. అంతేకాకుండా బస్తీ వాసులు బస్తీ లో పలు డ్రైనేజీ సమస్యల పై వివరించగా, కార్పొరేటర్ వెంటనే హెచ్ఎండబ్ల్యూఎస్ మరియు ఎస్బీ సూపెర్వైసోర్ బాలు నాయక్ ని పిలిచి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు గంగాని శ్రీను, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హరిహర సుతుడు అయ్యప్ప స్వామికి విరాళాన్ని అందజేసిన యార్లగడ్డ వెంకట కిశోర్

1



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శబరిమల అయ్యప్ప ఆలయం అనగానే 18 మెట్లు గుర్తొస్తాయి. స్వామి వారిని దర్శించుకోవాలంటే.. కచ్చితంగా ఈ 18 మెట్లు ఎక్కాల్సిందే. అది కూడా 41 రోజుల పాటు దీక్ష చేసి.. తలపై ఇరుముడి పెట్టుకుని ఈ మెట్లు ఎక్కితేనే ఆ అయ్యన్ అయ్యప్ప స్వామి దర్శనభాగ్యం కలుగుతుంది. కాగా గురువారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో శ్రీనివాస నగర్ కాలనీలో యార్లగడ్డ వెంకట కిషోర్ అయ్యప్ప స్వామి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప దీక్షదారులకు యార్లగడ్డ వెంకట కిషోర్ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా అయ్యప్ప స్వామి పదునెట్టాంబడి 18 మెట్లు బంగారు, వెండి, రాగి, ఇనుము, తగరం వంటి పంచలోహాలతో మెట్లు తయారు చేయుటకు ఒక్క మెట్టుకు యార్లగడ్డ వెంకట కిషోర్ రూ. 1,00,000 విరాళాన్ని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దీక్షదారులకు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పనులలో విజయం సాధించాలి

### మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ :ఎన్నో ఏళ్లుగా వేచి సొంతింటి కలను సాకారం చేసుకుని, నూతన గృహప్రవేశంలో తలపెట్టిన అన్ని పనులలో విజయం సాధించాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. గురువారం 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ కుమార్తె నూతన గృహ ప్రవేశ వేడుకకు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిఆర్ఎస్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, 16వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అనునిత్యం ఆనందంగా ఉండాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : సొంత ఇంటి కల నెరవేర్చుకున్న మీరు అనురాగం నిండిన ఆనందంతో అనునిత్యం నూతన గృహంలో మధురమైన జ్ఞాపకాలతో గడపాలని, ఆ దేవుడి ఆశీస్సులు మీపై మీ ఇంటిపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపల్ పరిధి మల్లంపెట్ లోని ప్రణీత లీఫ్ లో నిజాంపేట్ కార్పొరేటర్ ఆగం రాజు కుమార్తె నూతన గృహ ప్రవేశ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిపై కబ్జాకోరుల కన్ను ఎస్ రామచంద్రనాయక్





నిజాంపేట్ మేజర్ న్యూస్ :గత అధికార పార్టీ రాజకీయ నాయకుల అండదండలతో, అధికారుల నిర్లక్ష్యంతో వేల కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యక్రాంతం అవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ రామచందర్నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించిన గోపి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి డివిజన్ 33 లో ప్రభుత్వ సర్వే నెంబర్ 87, 88 ప్రభుత్వ స్థలాన్ని మున్సిపల్ కార్పొరేషన్ వారికి మార్కెట్ యార్డ్ కొరకు కేటాయించడం జరిగింది. మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో సర్వే చేయించి రేకుల షెడ్డుతో ప్రహరీ నిర్మించడం జరిగిందన్నారు. కాగా ఆ స్థలంలో ఇప్పుడు కొందరు దాదాపు వేయి గజాలు ఉన్న ఆ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తూ పెద్ద కంటైనర్ ఏర్పాటు చేసి భవన నిర్మాణానికి పునాదులు తీస్తున్నారని అన్నారు. మరీ మున్సిపల్ కార్పొరేషన్ వారు ప్రజల అవసరాల కోసం చేస్తున్నారా? లేక ఎవరైనా కబ్జాకోరులు భూ ఆక్రమణకు పాల్పడుతున్నారా అనే అనుమానాన్ని రామచందర్నాయక్ వ్యక్తం చేశారు. ఈ విషయంలో మున్సిపల్ సిబ్బంది వారు ఎందుకు పట్టించుకోవడం లేదని రామచందర్నాయక్ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్‌లో పాల్గొనే విద్యార్థులకు శుభాకాంక్షలు



హయత్ నగర్ మేజర్ న్యూస్ ;రాష్ట్రంలో జరగబోయే అండర్ 14, 17 రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్కి ఎంపికైన హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను గురువారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడాల్లోనూ రాణించాలని, హయత్ నగర్ జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా,రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా పాల్గొనే విధంగా వారి ప్రతిభను కనపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిర, పాఠశాల సిబ్బంది, స్కూల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన కాంగ్రెస్ నాయకులు



హయత్ నగర్ మేజర్ న్యూస్ :రాష్ట్ర సచివాలయంలో గురువారం ఆర్థిక, ఇంధన ప్రణాళిక శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ను హయత్ నగర్ మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రగతిభవన్లో దళితులకు పెద్దపీట వేసి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ను కలిసిన వారిలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దోమల పల్లి దర్శన్, తుర్కయంజాల్ మున్సిపాలిటి వైస్ ఛైర్మెన్ హరిత ధనరాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## హతిగూడ చెరువును సర్వే చేసిన అధికారులు





హయత్ నగర్ మేజర్ న్యూస్:కబ్జాకు గురయ్యిందని ఇటీవల అధికారులకు వచ్చిన కంప్లైంట్ల పై అధికారులు స్పందించారు. గురువారం హయత్ నగర్ సర్వేయర్ జ్యోతి, అబ్దుల్లాపూర్ మెట్ మండలాల రెవెన్యూ అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు ఇరిగేషన్ డిపార్ట్మెంట్. హతిగూడ చెరువును సందర్శించారు. ఎఫ్టిఎల్, బఫర్ జోన్ ను గుర్తించి హద్దులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## త్రీ ఫేజ్ సప్లైతో లైన్‌లను ఏర్పాటు చేయాలి



కాప్రా,మేజర్‌న్యూస్ : మీర్పేట్ హెచ్ బి కాలనీ పరిధిలోని ఓల్డ్ మీర్పేట్ . నర్సింహ నగర్ కాలనీల్లో త్రీ ఫేజ్ సప్లైతో లైన్ లను ఏర్పాటు చేయాలని, స్థానిక విద్యుత్ సమస్యలపై మల్లాపూర్ విద్యుత్ అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పర్యటించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ చాలా కాలంగా ఈ కాలనీల్లో కొన్ని ప్రదేశాల్లో విద్యుత్ అంతరాయం కలుగుతుందని కాలనీవాసులు చెప్పడంతో మల్లాపూర్ ఏఈ, లైన్ మెన్ లతో కలిసి ఆయా కాలనీలలో పర్యటించి సమస్య వారి దృష్టికి తీసుకెళ్లామని, అదే విధంగా కొన్ని ప్రదేశాల్లో నూతనంగా సిమెంట్ పోల్స్ అవసరం కూడా ఉందని తన దృష్టికి వచ్చిందని, సమస్యను తొందరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ వెంకటేష్ మరియు కాలనీ సంక్షేమ సంఘ నాయకులు భానురీ రాకేష్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### శంషాబాద్‌లోని 181 ఎకరాల భూములు

# హెచ్ఎండిఏవే

***మొదటిపేజీ తరువాయి...*** రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ఎండిఏ మెట్రోపాలిటన్ కమిషనర్, హెచ్ఎండిఏ ఎస్టేట్, లీగల్, ఎన్ఫోర్స్ మెంట్ ఉన్నతాధికారులు భూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, న్యాయపరమైన అంశాలను పరిగణలోకి తీసుకొని గత ఏడాది కాలంగా హైకోర్టులో తమ వాదనలు వినిపిస్తున్నారు. వాద ప్రతి వాదనల అనంతరం హైకోర్టు డివిజనల్ బెంచ్ నవంబర్ 18 వ తేదీన తీర్పును రిజర్వ్ ఫర్ ఆర్డర్స్ లో పెట్టింది. తుది తీర్పు ను గురువారం (14వ తేదీన) గౌరవ హైకోర్టు వెల్లడిస్తూ ఆక్రమణదారుల రిట్ పిటిషన్ డిస్మిస్ చేస్తున్నట్లు వెల్లడించింది.

పూర్వోపరాలు :

శంషాబాద్ లోని 181 ఎకరాల భూములను హెచ్ఎండిఏ 1990 సంవత్సరంలో ఆనాటి అవసరాల నిమిత్తం ట్రక్ టెర్మినల్ పార్క్ ఏర్పాటు కోసం ల్యాండ్ ఎక్విజిషన్ () కింద హెచ్ఎండిఏ తీసుకుంది. శంషాబాద్ లోని ఈ భూములపై హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) కు సర్వహక్కులు ఉన్నాయి. ఇక్కడి భూముల్లోని దాదాపు 20 ఎకరాల్లో హెచ్ఎండిఏ నర్సరీ పనిచేస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హెచ్ఎండిఏకు సంబంధించిన 181 ఎకరాల్లో రెండు(2) ఎకరాల భూమిని ఆ పరిసరాల ప్రజల సౌకర్యార్థం వెజ్, నాన్ వెజ్ మార్కెట్ కు కేటాయించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మున్సిపాలిటీలను ఏర్పాటు చేసిన నేపథ్యంలో శంషాబాద్ మున్సిపల్ ఆఫీసు నిర్మాణం కోసం హెచ్ఎండిఏ కు సంబంధించిన ఈ భూముల నుంచి ముప్పై(30) గుంటల భూమిని కేటాయించడం జరిగింది.



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత శుభాకాంక్షలు చెప్పారు. అసెంబ్లీలోని స్పీకర్ ఛైర్ వద్దకు వెళ్లి, ప్రసాద్ కుమార్ కు అభినందనలు తెలిపారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో శాసనసభ హుందాగా, సజావుగా జరగాలని ఎమ్మెల్యే లాస్యనందిత ఆకాంక్షించారు.

## నగర నూతన పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రొఫైల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమీషనర్‌గా కొత్తకోట శ్రీనివాసరెడ్డి బుధవారం కమీషనరేట్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. 1965 సెప్టెంబరు,5వ తేదిన జన్మించిన నగర నూతన పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి పుట్టారు. 1994 ఐ.పి.ఎస్.బ్యాచ్‌కు చెందిన కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఎం.కామ్.,ఎల్.ఎల్.బి.,తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజేషన్ అండ్ లీగల్ విభాగంలో అదనపు డి.జి.పి.గా విధులు నిర్వహిస్తున్న కొత్తకోట శ్రీనివాసరెడ్డి బుధవారం నగర పోలీస్ కమీషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 1994 ఐ.పి.ఎస్. బ్యాచ్‌కు చెందిన కొత్తకోట శ్రీనివాసరెడ్డి మొట్ట మొదటి సారిగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బోధన్ ఏ.ఎస్.పి.గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆతర్వాత కామారెడ్డి ఏ.ఎస్.పి.గా,మెదక్ జిల్లా ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా,కొండాపూర్‌లోని ఏపిఎస్‌పి 8వ బెటాలియన్ కమాండెంట్‌గా,2000-2002లో నెల్లూరు ఎస్.పి.గా,2002-2004లో హైదరాబాద్ ట్రాఫిక్ డి.సి.పి.గా,2004లో వరంగల్ జిలా ఎస్.పి.గా,2005-2007లో మహబూబ్‌నగర్ జిల్లా గ్రూప్ కమాండర్ గ్రేహ్యాండ్స్ ఎస్.పి.గా,2009-2012లో హైదరాబాద్ రేంజ్ ఏ.సి.బి.హైదరాబాద్ డి.ఐ.జి.,హైదరాబాద్ అదనపు డైరెక్టర్‌గా,2012-2014లో కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ విభాగంలో ఐ.జి.పి.గా,2014-2015లో హోం శాఖలో స్పెషల్ సెక్రెటరిగా,2015-2017లో తెలంగాణ రాష్ట్ర లీగల్ విభాగంలో ట్రైనింగ్ ఐ.జి.పిగా,2017-2019లో గ్రేహ్యాండ్స్ అండ్ ఆక్టోపస్ ఆపరేషన్ విభాగంలో ఐ.జి.పి.గా,2017జనవరినుంచి డిసెంబర్,2023వరకు ఓఆర్‌జిలో ఏ.డి.జి.పి.గా విధులు నిర్వహిస్తూ,హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్‌గా కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి నూతన పదవీ బాధ్యతలు స్వీకరించారు. అంతేగాక ముఖ్యమైన శిక్షణలోకూడ ఆయన పాల్గొని తన ప్రతిభను కనబర్చారు.

### వివిధ హోదాల్లో నిర్వహించిన వ్యక్తిగత వివరాలు

ప్రధానంగా గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లోని ఐఐఎంలో కోర్సు ఆన్ ఈ-గవర్నర్స్‌లో చీఫ్ ఇన్‌ఫర్మేషన్ ఆఫీసర్స్‌గా,యునైటెడ్ కింగ్‌డమ్‌లోని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో ఐ.పి.ఎస్.ల మిడ్ -కెరీర్ ట్రైనింగ్ ప్రొగ్రామ్‌లో,హంగేరి దేశం బుడాపెస్ట్‌లోగల ఇంటర్నేషనల్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అకాడమిలో యాంటీ టెర్రరిజం అసిస్టెంటెన్స్ కోర్సులో ఎగ్జిక్యూటీవ్ ఫోరం ఆన్ ఫారీన్ టెర్రరిస్ట్ ఫైటర్స్ కన్‌సల్‌టేషన్‌లోకూడ పాల్గొన తన ప్రతిభను కనబర్చారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ జిల్లా ఏస్పీగా విధులు నిర్వహిస్తున్న సమయంలో రాకెట్ లాంచర్‌లను రికవరి చేయడమేగాక,జిల్లాలో మావోయిస్ట్ కార్యక్రమాలకు పూర్తిగా అడ్డుకట్టవేయడంలో ఎంతో కీలక పాత్రను పోషించారు. నెల్లూరు జిల్లా ఎస్.పి.గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఇంటర్ స్టేట్ క్రిమినల్ గ్యాంగ్‌ను మట్టుపెట్టారు. అవినీతి నిరోధక శాఖలో జాయింట్ డైరెక్టర్‌గా, అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో లిక్కర్ స్కామ్ కేసును ఛేదించి, ఎంతో మంది అవినీతి అధికారులను అరెస్టు చేయడంలో కీలక పాత్రను పోషించారు. కోస్టల్ సెక్యూరిటీ సిస్టమ్‌ను ప్రారంభించి,దానికి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా వ్యవహరించి,భద్రత చర్యలకు ఎంతో శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత సుమారు 12000 మంది పోలీసులకు మెరుగైన పోలీస్ శిక్షణ ఇప్పించడంలో ఎంతో చొరవ తీసుకున్నారు. 2021లో అక్టోపస్ శిక్షణ కేంద్రంను విజయవంతంగా నిర్వహించినందుకుగాను కేంద్ర హోం శాఖ ఈ కేంద్రాన్ని ఉత్తమ కేంద్రంగా గుర్తించి, ప్రత్యేకంగా కేంద్ర హోం శాఖ మంత్రిద్వారా ట్రోఫిని అందుకున్నారు. 2021లో గ్రేహ్యాండ్స్‌కు చెందిన 143 ఎకరాల స్థలాన్ని కబ్జాకు గురికాకుండా ఉండేందుకుగాను ప్రత్యేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించి, అట్టి స్థలాన్ని పరిరక్షించడంలో ఎంతో కీలకపాత్రను పోషించారు.

విధి నిర్వహణలో నూతన నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సాధించిన మెడల్స్ వివరాలు

2010లో ఇండియన్ పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ మెడల్,2019లో ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ డిస్టింగ్యూషెడ్ సర్వీస్ మెడల్‌ను, 2023లో యాంటీ ఉత్‌క్రిస్ట్ సేవా పదక్ మెడల్‌లను నూతన పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సాధించి, పోలీస్ శాఖలో తనదైన ముద్రను సంపాదించుకున్నారు. హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి నగరంలో నేరాలు,ఘోరాలు,డ్రగ్స్,బెట్టింగ్,ఈవ్ టీజింగ్,హర్రర్ డ్రైవింగ్ రివర్సల్స్,బైక్ పొల్యుషన్,ఛీటింగ్,బ్లాక్ మెయిలింగ్,ఫైనార్స్‌ల ఆగడాలు, రాత్రిపూట గల్లీలో పోలీస్ పెట్రోలింగ్,సైబర్ నేరాలు,లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, వాటి పరిష్కారానికి శంఖారావం పూరించి, నగర ప్రజల హృదయాల్లో చెరగనిముద్రను సంపాదించుకోవాలని ఆశిద్దాం.! బెస్ట్ ఆఫ్ లక్ నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి గారు.

## మెర్క్యూర్ హైదరాబాద్ కెసిపిలోని టెర్రస్‌లో కొత్త మెనూ ప్రారంభం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: మెర్క్యూర్ హైదరాబాద్ కెసిపి , థాయ్ రుచి సుగంధ ద్రవ్యాలు మరియు మూలికల యొక్క ఆకర్షణీయమైన సారాంశాన్ని స్థానిక రుచికరమైన వంటకాలతో మిళితం చేసి కొత్త మెనూని టెర్రస్లో ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది. వునరుద్ధరించబడిన మెనూ కొత్త భోజన అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది, గ్రిల్స్, డిమ్ సమ్లు మరియు స్థానిక స్టార్టర్ల సమ్మేళనం తో సహా అనేక రకాల ఎంపికలను కలిగి ఉంటుంది. హైదరాబాద్ యొక్క మహోన్నత కలినరీ వారసత్వం ప్రదర్శిస్తూ మెనూలో హలీమ్ వంటి ఐకానిక్ వంటకాలు మరియు సుగంధ బిర్యానీల కలగలుపు సగర్వంగా అందించబడుతుంది.పాకశాస్త్ర ఆవిష్కరణలో నూతన ప్రమాణాలను నెలకొల్పుతూ, మెర్క్యూర్ హైదరాబాద్ కెసిపి , పోర్షన్ సైజ్లలో అతిథులకు అసమానమైన సౌలభ్యాన్ని అందించడానికి చిన్న ప్లేట్లు మరియు పెద్ద ప్లేట్ల భావనను పరిచయం చేసింది. ఈ మార్గదర్శక విధానం అతిథులకు వారి భోజన అనుభవంపై నియంత్రణను కల్పిస్తూనే విభిన్న శ్రేణి వంటకాలను ఆస్వాదించడానికి అధికారం ఇస్తుంది. థాయ్-ప్రేరేపిత క్రియేషన్లను ఆస్వాదించినా లేదా విలక్షణమైన హైదరాబాదీ ప్రత్యేకతలను ఆస్వాదించినా, అతిథులు ఈ వైవిధ్యమైన ప్లేట్ ఎంపికలతో తమ కలినరీ ప్రయాణాన్ని వ్యక్తిగతీకరించవచ్చు.మెర్క్యూర్ హైదరాబాద్ కెసిపి లో ఆవిష్కరించబడిన కొత్త మెనూ ఆతిథ్య రంగంలో ఒక మైలురాయిని సూచిస్తుంది, ప్రపంచ స్ఫూర్తితో అత్యుత్తమ స్థానిక సంప్రదాయాలను సజావుగా మిళితం చేసే కలినరీ అనుభవంలో మునిగిపోవడానికి అతిథులను ఆహ్వానిస్తుంది.మెర్క్యూర్ హైదరాబాద్ కెసిపి జనరల్ మేనేజర్, శ్రీ పరాగ్ షా మాట్లాడుతూ మరచిపోలేని భోజన అనుభవాలను అందిస్తూనే , మా అతిథుల వైవిధ్యమైన ప్రాధాన్యతల కనుగుణంగా చిన్న ప్లేట్లు మరియు పెద్ద ప్లేట్లను పరిచయం చేస్తూ, ఈ అద్భుతమైన మెనూని అందించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. మెర్క్యూర్ హైదరాబాద్ కెసిపి లో ఈ కొత్త మెనూని ప్రారంభించడం అనేది విభిన్న రుచుల వేడుకను మాత్రమే కాకుండా, హోటల్ యొక్క గౌరవనీయమైన వినియోగదారులకు కలినరీ అనుభవాన్ని వునర్నిర్వచించాలనే నిబద్ధతను కూడా సూచిస్తుంది. ఈ కొత్త మెనూతో మా లక్ష్యం ఒక కలినరీ ప్రయాణాన్ని సృష్టించడం. అది థాయ్లాండ్లోని అద్భుతమైన రుచులను హైదరాబాద్లోని ప్రియమైన రుచులతో మిళితం చేస్తూ మా అతిథుల టేస్ట్ బడ్స్ ని ఆకర్షించనుంది అని అన్నారు.

**IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE, AT:: RANGAREDDY DISTRICT AT: LB NAGAR**

O.S.NO 1005 OF 2019

Between:

BANK OF INDIA Saroornagar Branch Kothapet, R.R. Dist. Hyderabad

...Plaintiff-Bank

AND

Dr. Dasari Threegun Babu & others

...Defendant s

1. Dasari Threegun Babu S/o. Dasari Madhusudhan Reddy Aged about 43 years, Occ: Dental Doctor R/o. Flat No.208, Door No.17-391/130 to 133 Tirumala Towers, Saraswathi Nagar Saidabad, Hyderabad

**Second Address:** Dasari Threegun Babu S/o. Dasari Madhusudhan Reddy Aged about 43 years, Occ: Dental Doctor R/o. Edulagattipally Village Manakonda Mandal, Karimnagar Dist

2. Dasari Bindu W/o. D. Threegun Babu Aged about 37 years, Occ: Business R/o. Flat No.208, Door No.17-391/130 to 133 Tirumala Towers, Saraswathi Nagar Saidabad, Hyderabad

Please take notice that the Plaintiff Bank above named filed the above suit against you for recovery of money of Rs. 1,53,329.25 ps together with interest and costs. The said suit stands posted to 22-12-2023 for your appearance either in person or through your advocate at 10.30 AM. If you failed to appear before the said court on the date and time mentioned above the matter will be heard and decided exparte

By Order of the Court

S/d. **M. Saidaiah, M. Devender Reddy**
Advocates, Plot No.204, 2nd Floor, Sri Nilaya Residency Green Park Colony Karmanghat, Hyderabad.
Counsels for Plaintiff

# అక్రమాలకు పాల్పడుతున్న రోహిత్ జువెలర్స్‌పై చర్యలు తీసుకోవాలి

## - బాధితుడు సందీప్ కుమార్ గుప్తా




సోమాజిగూడ /మేజర్ న్యూస్: అక్రమాలకు పాల్పడుతున్న సికింద్రాబాద్ లోని రోహిత్ జువెలర్స్ పై చర్యలు తీసుకోవాలని బాధితులు సందీప్ కుమార్ గుప్తా పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరం సికింద్రాబాద్ లోని రోహిత్ జువెలర్స్ వద్ద నూట మూడు గ్రాముల 916 క్యారెట్ల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కాదా మట్టి బంగారంపై తణుకు అనుమానం తెచ్చి ప్రభుత్వ వ్యాల్యూయర్ తో తనిఖీ చేయించగా నా బంగారం 916 కి బదులు 18 క్యారెట్ల ఆభరణాలుగా తేలిందని తెలిపారు. దీంతో తాను మోసపోయానని గ్రహించి ఇదేమిటని సదర్ జ్యువెలర్స్ యజమాని రోహిత్ మెహతా, కీర్తి మెహతాలను ప్రశ్నించగా తనపై తప్పుడు కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా సదరు దుకాణ గారు అని సంవత్సర ఆదాయం 250 కోట్లు కాగా కేవలం 22 కోట్లు మాత్రమే భారత ప్రభుత్వానికి జీఎస్టీలుగా చూవుతూ మిగిలిన ధనాన్ని మొత్తం జీరో ఖాతాలోకి వేసుకుంటున్నాడు ఆరోపించారు. కావున సదరు దుకాణధరునుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం బాధితులు రాగ్ని జైన్ ఆమె సోదరుడు రవి జైన్ లు మాట్లాడుతూ.. అగ్ని జైన్ భర్త నూతన్ జైన్ రోహిత్ జువెలర్స్ లో అకౌంటెంట్ గా విధులు నిర్వర్తిస్తుండేవాడని అన్నారు. కాగా గత సంవత్సరం అక్టోబర్ 7న రాత్ర 11 గంటల సమయంలో కీర్తి మహిత, దినేష్ మెహతా, ఎస్సై రమేష్ నాయుడు తమ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి మహిళలపై అసభ్యంగా ప్రవర్తించారని అన్నారు. తన సోదరులను ఇంట్లోకి లాక్కెళ్లి బెదిరించి లాకర్ తాళం తీసి అందులో ఆస్తి కాగితాలు, బంగారు ఆభరణాలు తీసుకొని వెళ్లారని ఆరోపించారు. తన భర్త పై అక్రమ కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. కావున ప్రభుత్వం ఇట్టి విషయంలో కలగజేసుకొని తమకు వీలైనంత త్వరగా న్యాయం చేయాలని కోరారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ వీరభద్ర స్వామి వీధి పళ్లెం మహోత్సవం



హైదరాబాద్, మేజర్ న్యూస్:లోక కళ్యాణం కోసం శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆరాధ్య జనసేవా వాహిని ట్రస్ట్ వారు సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ లో నేటి నుండి ప్రారంభమైన శ్రీ వీర భద్ర స్వామి వీధి పళ్ళెం మహోత్సవం అంగ రంగ వైభవంగా గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఈ రోజు శ్రీ శైల దేవస్థానం వారు శ్రీ శైలం భ్రమరాంభ సహిత శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం కన్నుల పండుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పౌరాణికులు శ్రీ బంగారయ్య శర్మ, ప్రసిద్ధ ఆధ్యాత్మిక వేత్త శ్రీమతి అనంత లక్ష్మి ఇరు పక్షాల పెళ్లి పెద్దలుగా పోటా పోటీ గా కళ్యాణ వైభవాన్ని రస రమ్యంగా వివరించారు. ఈ కార్యక్రమానికి జంట నగరాల నలుమూలలనుండి అనేక మంది ఆరాధ్యులు, ట్రస్టు సభ్యులు తాడికొండ విజయ కుమార్, ట్రస్టు సభ్యులు శ్రీ సుధాకర్ గుప్తా, శ్రీ తాడికొండ శశి భూషణ, శ్రీమతి యమునా పాఠక్ ,శ్రీ దుర్గాప్రసాద్, విశ్రాంత ఐ. ఏ.ఎస్. శ్రీ ముక్తేశ్వర రావు, శ్రీ మడిపల్లి దక్షిణా మూర్తి, ప్రముఖ వాస్తు నిపుణులు శ్రీ ఎం.వి.ఎం రావు, ప్రముఖ రచయిత, సినీనటుడు, తనికెళ్ల భరణి, సినీ నేపథ్య గాయకుడు, స్వర కర్త నేమాని పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.




ఈ జనరేషన్ లో భక్తి భావం తగ్గిపోయి, విమర్శనాత్మక ధోరణి పెరిగిపోయింది.ఇటువంటి కార్యక్రమాలకు ప్రక్కవాళ్లను కాదు మీ పిల్లల్ని తీసుకురండి. వారి ఆధ్యాత్మిక ప్రశ్నలకు సవివరంగా సైంటిఫిక్ గా సమాధానాలు చెప్పండి....తనికెళ్ల భరణి శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమమంలో ,వారి స్వీయ రచనలో బహు ప్రజాదరణ పొందిన నాలోన శివుడు కలడు, నీలోన శివుడు కలడు. ఎంతా మోసగాడివయ్యా, నే వెంతా మొసగాడివయ్య శివా అనే పాట, శివ తత్వాలు ఆలపించారు.

# శ్రీ చైతన్య స్కూల్‌లో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సు - భారీ ర్యాలీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: గురువారం స్థానిక అబ్దుల్లాపూర్ మెట్టలో గల శ్రీ చైతన్య స్కూల్‌లో ట్రాఫిక్ అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంను రాచకొండ పోలీస్ కమిషనరేట్, టీటీఐ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య స్కూల్ బృందం సమిష్టిగా కలిసి నిర్వహించారు.ఎజియమ్ ఖాసీమ్ ఆలీ, ప్రిన్సిపల్ హరీష్ గౌడ్,డీన్ శ్రీకాంత్ మాట్లాడుతూ తమ యాజమాన్యం నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా- స్టూడెంట్స్ ద్వారా పెద్దలందరికి ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగించడానికే ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాంసేఫ్ ఆన్ రోడ్ )నిర్వహిస్తున్నమని చెప్పారు. ట్రాఫిక్ ఎస్ఐ మనోహర్ రావ్, ట్రాఫిక్ కానిస్టేబుల్ వి.రవి కుమార్,కె.వెంకటయ్య, నర్సింహా గారు మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రాణాలు పదిలంగా ఉంటాయని , చిన్న వయస్సులో స్టూడెంట్స్‌కి ట్రాఫిక్‌పై అవగాహన కలిగించడం గొప్ప విషయం అని చెప్పారు. ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ రవి కుమార్ గారు విద్యార్థులకు అవగాహన కల్పించడానికి డిజిటల్ క్లాస్‌లు నిర్వహించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థినీ, విద్యార్థులు ర్యాలీ నిర్వహించి హెల్మెట్ , సీట్ బెల్ట్ ధరించాలంటూ నినాదాలు చేశారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులని ఆపి గులాబీ పువ్వు ఇచ్చి ప్రాణాలను రక్షించుకోడానికి తప్పని సరిగ్గా హెల్మెట్ ధరించాలని తెలియజేశారు. శ్రీ చైతన్య స్కూల్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, చైర్ పర్సన్ శ్రీవిద్యా, ఏజిఎం ఖాసిమ్ ఆలీ, కో ఆర్డినేటర్ రమేష్, విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇంచార్జ్ అనూష రెడ్డి, ప్రైమరీ ఇంచార్జ్ మనీష, క్యాంపస్











ఇంచార్జ్ హరిబాబు, టీచర్స్ కోటేశ్వరి, స్వప్న,అనూష, రేణుక, అతీయ బేగం, శ్రీలత, పల్లవి, పూజ, కీర్తి, స్వాతి, కరాటే మాస్టర్ మహేష్, వెంకటేష్,రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెయిల్స్ ఎన్ బియాండ్ , నేచురల్స్ బ్యూటీ అకాడమీ ఫ్లాగ్‌షిప్ సెంటర్ను ప్రారంభించిన శ్రీముఖి



మియాపూర్, మేజర్ న్యూస్ : మియాపూర్ లో నూతనంగా నెలకొల్పిన నెయిల్స్ 'ఎన్ బియాండ్ స్టూడియో తో పాటు నేచురల్స్ బ్యూటీ అకాడమీ ( ) ని నటి, ప్రముఖ యాంకర్ శ్రీముఖి గురువారం నాడు ఫ్రాంచైజీ భాగస్వామి భార్గవి, సీఈఓ నేచురల్స్, సికె కుమారవేల్తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీముఖి మాట్లాడుతూ అందం ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంపొందిస్తుందన్నారు. ఒకప్పుడు స్కిన్ మాత్రమే ఎంతో ప్రాధాన్యత ఉండేదని, ఇప్పుడు నెయిల్స్ ఇలా .. ప్రతి ఒక్కటి అందాన్ని మరింత తుళుకుల్లో ముంచెత్తు న్నాయ న్నారు. ఇలాంటి సేవల కోసం నాచురల్స్ సంస్థ ప్రత్యేకంగా నెయిల్స్ యన్ బియాండ్ పేరుతో తెలంగాణలో అదీ హైదరాబాద్ లో మొదటి స్టూడియోను అందు బాటులోకి తీసుకురావడం అభి



నందనీయమన్నారు. ఎన్ బియాండ్ ఫౌండర్ సీకే కుమారవేల్, అరవింద్కుమార్ మాట్లాడుతూ నెయిల్స్ ఎన్ బియాండ్ లో అధునాతనత సేవలతో పాటు, ఈ బ్యూటీ రంగంలో రాణించాలను ఔత్సాహికులకు నాచురల్స్ బ్యూటీ అకాడమీ పరిశ్రమ ప్రముఖులతో సెషన్లు, మాస్టర్క్లాస్లు, నిపుణుల శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 2024 డిసెంబర్ నాటి కల్లా తెలంగాణలో మరో 35 నెయిల్స్ 'ఎన్ బియాండ్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఫ్రాంచైజీ భాగస్వామి భార్గవి మాట్లాడుతూ చిక్ నెయిల్ ఎక్స్టెన్షన్స్, బెస్పోక్ నెయిల్ ఆర్ట్ మరియు లాష్ ఎక్స్టెన్షన్స్, బ్రౌ లామినేషన్ మరియు బ్రైడల్ మేకప్తో సహా బ్యూటీ ట్రీట్మెంట్ ఇక్కడ అదిస్తున్నట్లు తెలిపావు. ఇక నేచురల్స్ బ్యూటీ అకాడమీ విద్యార్థులకు జుట్టు, చర్మం, మేకప్ మరియు గోళ్లపై నిపుణుల శిక్షణతో సాధికారత కల్పిస్తుందని ఆమె తెలిపారు.



చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ రోడ్ నెంబర్ 5 లోని 750 మీటర్ల రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గతంలో యూజీడి,వాటర్ పైప్ లైన్ పనులను పూర్తి చేసిన తర్వాత రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.పూర్తి నాణ్యత తో రోడ్డు నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్ కి సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది ఏ ఈ స్వరూప, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కంపెనీలో అవకతవకలకు పాల్పడ్డారంటూ వస్తున్న వార్తలను ఖండిస్తున్నాం : ఉర్విన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్




సోమాజిగూడ ,/మేజర్ న్యూస్:కంపెనీలో అవకతవకలకు పాల్పడ్డారంటూ తనపై వస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నామని ఉర్విన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ రవి కుమార్ దాపర్తి తెలిపారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మణికొండకు జాగీర్లో లోని ఒర్విన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కొంత కాలంగా డైరెక్టర్ గా పనిచేస్తున్నానని తెలిపారు. సదరు సంస్థలో ఎంతో నమ్మకంగా పనిచేస్తున్నామని, ఆ సంస్థలో స్వల్ప వాటా కలిగిన రఘు తాము అక్రమాలకు పాల్పడ్డామంటూ అనాలోచితంగా ఆరోపణలు చేస్తూ రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారని అన్నారు. సంస్థలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోలేదని, తనపై వచ్చిన ఆరోపణలను చట్టపరంగా ఎదుర్కొంటానని తెలిపారు. ఈ సమావేశంలో రామేశ్వర్ రావు, సత్యస్వరూప్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె సమయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి



## ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ డిమాండ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :గత ఆగస్టు 16వ తారీకు నుండి సెప్టెంబర్ 1 తారీకు వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన రెండవ ఏఎన్ఎంల సమ్మె సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావుని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మె సందర్భంగా ప్రభుత్వ ప్రతినిధిగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ వ్యాహరించరన్నారు. సమ్మె కాలంలో తేదీలు 16-06-2023,18-08-2023,25-08-2023 మరియు తేది:1-09-2013లలో చర్చలు జరిగాయని ఆయన గుర్తు చేశారు. సెప్టెంబర్ ఒకటవ తారీఖు నాడు జరిగిన చర్చలో భాగంగా డిహెచ్ రెండవ పిఎన్ ఎంల సమస్యలు పరిష్కరించటంతో పాటు, 100% గ్రాస్ శాలరీ ఇప్పించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసి వీలైనంత త్వరలో అనుకూలమైన రిపోర్టును ప్రభుత్వానికి తయారుచేసి పంపిస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలో భాగంగా ది.03-09-2023న తమతో కూడిన త్రిసభ్య కమిటీని ప్రభుత్వం ప్రకటించిందనా ఆనాటి నుండి నేటి వరకు ఒక్కసారి కూడా ఆ కమిటీ సమావేశం కాలేదని అయన ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారం కానందునే మరో సారి ది.05-10-2023 నుండి 03-10-2023 పోరాటం చేయాల్సి వచ్చింది అన్నారు. రెండవసారి సమ్మె కారణంగా సమ్మె కాలానికి వేతనం చెల్లించాడు తప్ప పీఆర్సీ బకాయిలను విడుదల చేయలేదని,కమిటీకి సంబంధించి ఇంతవరకు సమావేశం కూడా ఇంతవరకు కాలేదన్నారు. త్వరగతినా సమావేశాన్ని ఏర్పాటు చేసి రెండవ ఏఎన్ఎంలకు 100% గ్రాస్ శాలరీని ఇన్పించే విధంగా అనుకూలమైన రిపోర్టును ప్రభుత్వానికి అందించాలని డిహెచ్ ను ఈ సందర్భంగా ఆయన కోరారు. సమ్మె చేసిన తర్వాత రెండవ ఏఎన్ఎంలకు సంబంధించిన పనిభారం బాగా పెరిగిందన్నారు, ఇబ్బడిముబ్బడిగా ఉన్న యాప్లన్నింటిని అనుసంధీకరించి ఒకటి లేదా రెండు యాపిలను సృాఎష్టించి పని భారం తగ్గించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన డి హెచ్ త్వరలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి గారికి సమస్యలను నివేదిస్తామని హామీ ఇచ్చారు. ★ఈ కార్య క్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు తోట రామాంజనేయులు రెండవ ఏఎన్ఎంల సంగం ప్రధాన కార్యదర్శి బి. శ్యామల, రాష్ట్ర నాయకురాలు పి. జాయ్యమ్మా, డి. జ్యోతి, తన్వీర్ సుల్తానా, పి పద్మ,, రాజేశ్వరి, పర్వీన్, స్కైలాబ్ రాణి, లత,గోపమ్మ, ప్రియాంక,రజిని, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్‌లో పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీ కిట్లు పంపిణీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పారిశుద్య కార్మికులకు గురువారం సాహెబ్‌నగర్ క మ్యూనిటీ హాల్‌లో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు. పారిశుద్య కార్మికులు ఆరోగ్యాలు కాపాడుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన మాస్కులు, శానిటైజర్, సబ్బులు, కోకోనట్ ఆయిల్ తదితర సామాగ్రితో కూడిన కిట్లు కార్మికులకు ఎంతో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా కార్పోరేటర్ పేర్కొన్నారు. కాలనీలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక భూమిక పోషించే పారిశుద్య కార్మికులు తమ ఆరోగ్యాలను కూడా పరిరక్షించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎమ్‌సి ఎస్ఎఫ్ఎ గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో వినూత్న ప్రచారాలతో అభ్యర్థులకు విజయాన్ని అందిస్తాం

## విధాత కన్సల్టింగ్ సంస్థ ప్రతినిధులు వెల్లడి.

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :వినూత్న వ్యూహాలు ,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ,అనుభవజ్ఞులైన టీం తో పొలిటికల్ కన్సల్టింగ్ లోనే ఒక నూతన అధ్యాయానికి తాము శ్రీకారం చుట్టామని విధాత కన్సల్టింగ్ సీఈవో వ్యవస్థాపకులు రాజ్ జనగాం పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ లోని ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో సంస్థ సభ్యులు ప్రశాంత్ ,సతీష్ పెండ్యాల ,సాయికిరణ్, చైతన్య కుమార్ లతో కలిసి వారు మాట్లాడారు. సోషల్ మీడియా సర్వేలకు భిన్నంగా లీడర్లతో కలిసి పని చేస్తూ వారి విజయానికి తాము దోహదపడతామని అన్నారు. అభ్యర్థుల ఆలోచనలను ప్రజలకు తెలుపుతూ, ప్రజల అవసరాలు అభ్యర్థికి చేరవేసేందుకు తాము వారధిగా పనిచేస్తామని సూచించారు. మొన్న జరిగిన రాష్ట్ర ఎన్నికల్లో విధాత కన్సల్టింగ్ కీలక పాత్ర పోషించి నిర్మల్ బిజెపి అభ్యర్థి ఏలేటి మహేశ్వర్ రెడ్డి విజయానికి కారకులుగా నిలిచామని వెల్లడించారు. బూత్ స్థాయి ఫలితాలను అందించడమే కాకుండా తక్కువ వ్యయంతో వినూత్న ప్రచారాలను నిర్వహించగలిగేలా సరికొత్త వ్యూహాలను అమలు చేస్తూ ముందుకు వెళతామని చెప్పారు.ఓటరు నాడి, వారి అభిప్రాయాలపై లోతైన అవగాహన మరియు వారి ఆలోచన విధానానికి అనుగుణంగా నిత్య కార్యాచరణను రూపొందించగలగడం తమ సంస్థ బలమని అన్నారు .తాము డిజిటల్ వ్యూహాలు, డేటా అనలిటిక్స్ ,పోల్ బూత్ మేనేజ్మెంట్




తో పాటు విస్తృాఎతమైన , విభిన్నమైన సేవలను అందిస్తామని తెలిపారు. తమ వ్యూహాలు ఎన్నికల్లో గెలవడం కోసమే కాదని ,నాయకులు మరియు ప్రజల మధ్య శాశ్వత సంబంధాలను నిర్మించడమే తమ లక్ష్యం అని అన్నారు. తమ సంస్థను దేశములోని అత్యధికంగా కోరుకొనే పొలిటికల్ కన్సల్టింగ్ గా మార్చడమే తమ లక్ష్యం అని తెలిపారు. నియోజకవర్గాల్లో నిజమైన మార్పు తీసుకురావాలని కోరుకునే నాయకులతో కలిసి పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు .మరింత సమాచారం కోసం డబ్ల్యు డబ్ల్యు .విధాత. సివో లేదా రాజ్‌విధాత. సీవో ను సంప్రదించాలని రాజు జనగాం విజ్ఞప్తి చేశారు.

# వీవర్స్ ఇండియాలో దక్షిణ్ వీవ్స్ పాప్ ఇన్ స్టోర్‌ను ప్రారంభించిన ప్రఖ్యాత యాంకర్ సుమ కనకాల



హైదరాబాద్, మేజర్ న్యూస్: వీవర్ టూ కస్టమర్ కాన్సెప్ట్ విభిన్న హ్యాండ్ లూమ్ , సిల్క్ వస్త్రోత్పత్తులను అందిస్తున్న వీవర్స్ ఇండియా స్టోర్ లో ఎక్సక్లూసివ్ హ్యాండ్ వవెణ్, దక్షిణ్ వీవ్స్ బ్రాండ్ పాప్ ఇన్ స్టోర్ ను ప్రఖ్యాత యాంకర్ సుమ కనకాల ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమ కనకాల ఇక్కడి హ్యాండ్ వవెణ్ కాటన్ సారీస్, మెటీరియల్స్ ని తిలకిస్తూ, వాటి తయారీ విధానం వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. సహజ సిద్దంగా చేనేత కారులు తయారు చేసిన ఉత్పత్తులు ఎంతో అద్భుతంగా ఉన్నాయని సుమ అన్నారు. చేనేత అమ్మ చల్లని ఒడిలా ఆమె అభివర్ణించారు నేటికి వీటిపై వన్నె తగ్గలేదని, భారతీయ సంస్క–తిలో చేనేతకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అసలైన చేనేత దుస్తులు, చీరకట్టులో హుందాతనమే వేరన్నారు. వీవర్స్ ఇండియా నిర్వహకులు సింధు దక్షిణ్ వీవ్స్ ప్రత్యేకతను మీడియాకు వివరించారు.

# యునానీ వైద్యంపై జాతీయ సదస్సు

-యునానీ వైద్యంతో అద్భుత ఫలితాలు
-నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టడం హర్షణీయం
-అభినందించిన వక్తలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: యునానీ వైద్య విధానంలో నూతన ఆవిష్కరణలపై ఒక రోజు జాతీయ సదస్సు వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని నేషనల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యునానీ మెడిసిన్ ఫర్ స్కిన్ డిసార్డర్స్ (ఎన్ఆర్ఐయుఎంఎస్‌డీ)లో గురువారం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన చత్తీస్‌గఢ్ అమైటీ విశ్వవిద్యాలయ కులపతి డాక్టర్ సెల్వమూర్తి మాట్లాడుతూ దేశీయ వైద్య విధానంలో యునానీ పాత్ర అమోఘమని పేర్కొన్నారు. యునానీ వైద్య విధానంతో ఎన్నో దీర్ఘకాలిక, మొండి వ్యాధులను



నయం చేయవచ్చని, భవిష్యత్తులో ఈ వైద్య విధానాన్ని మరింత విస్తరించడానికి నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టడం హర్షణీయమన్నారు. సీసీఆర్‌యుఎం న్యూఢిల్లీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్.జహీర్ అహ్మద్ అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆయుష్ విభాగంలోని యునానీతో పాటు వివిధ వైద్య విధానాల గొప్పదనాన్ని వివరించారు. సదస్సులో ఆహ్మదాబాద్ నైపర్ డైరెక్టర్ ప్రొఫెసర్ శైలేంద్ర సరాఫ్, నిమ్స్‌మే హైదరాబాద్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్.గ్లోరీ స్వరూప, ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ హేమలత, ఇన్‌కం ట్యాక్స్ జాయింట్ కమిషనర్ డాక్టర్ వసీం ఉర్ రహమాన్, ఎన్ఆర్ఐయుఎంఎస్‌డీ ఇంచార్జి డైరెక్టర్ డాక్టర్ యూనుస్ ఇఫ్తికర్ మున్షీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ (నైపర్), ఎన్ఐఎన్, నిమ్స్‌మే సంస్థల మధ్య ఒప్పంద పత్రాల మధ్య సంతకాలు చేశారు. ఈ ఒడంబడిక ద్వారా రాబోయే రోజుల్లో వైద్య చికిత్సలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించే వీలుంటుందని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. సుమారు 250 మంది ప్రతినిధులు పాల్గొన్న ఈ సద స్సులో ప్రపంచ వ్యాప్తంగా యునానీ వైద్య విధానం విస్తరణ ప్రాముఖ్యతపై వక్తలు వివరించారు.

# విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీస్తేనే ప్రగతి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : విద్యార్థులలో ఉన్న ప్రతిభా పాఠవాలను వెలికిలిసి తగిన రీతిలో ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారని 'చెప్పడానికి మంచి ఉదాహరణ దిల్సుఖ్ నగర్ బ్రాంచి నారాయణ పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న మహమ్మద్ జైద్, ఆలిండియా చెస్ లెవల్ కాంపిటీషన్ లో గెలుపొందడం హర్షనీయమని . గెలుపొందిన విద్యార్థిని ప్రశంసించుటకు జీ ఏం గోపాల్ రెడ్డి , ఏ జీ ఏం పేమంబర్ , అర్ ఐ రవి ప్రసాద్ , కో–ఆర్టినేటర్ గాయత్రిశశి , పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ సౌమ్య, పాఠశాల ఉపాధ్యాయులు, అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేసారు.

# విఎన్ఆర్ విజెఐఈటిలో ఘనంగా ఆరంభమైన కన్వర్జెన్స్, ఎకఫీచో








నిజాంపేట్ మేజర్ న్యూస్ :విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో కనవర్జెన్ 2కె 23ఆర్ పేరట సంకేతి కోత్సవం ఎక ఫీచో 6.0 పేరట సమారంభకోత్సవం ఒకే వేదికపై గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సవగత్ క్నరో(క్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్.ఆర్.ఎస్.సి ఉపసంచాలకులు జి. ఉమాదేవి, మం(త్ర4చేంజ్ సంచాలకులు (శ్రీరామ్ చెముటూరి విచ్చేయగా విజ్ఞానజ్యోతి సంస్థ తరవున ఉపాధోక్షులు కోడె దుర్గా ప్రసద్ పాల్గొన్నారు. విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి కళాశాల పూర్వ విద్యార్థి కూడా అయిన ముఖ్య అతిథి (శ్రీరామ్ మాట్లాడుతూ దేశ జనాభాలో కేవలం 10 శాతం మంది మాత్రమే పట్టభద్రులని, తగ్గిన 90 శాతం సమాజాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఈ 10 శాతం మంది మీదనే ఉంటుందని అభిప్రాయపడ్డారు. తమ మంత్ర4చేంజ్ సంస్థ ద్వారా దీక్ష పాఠ్యపుస్తకాలలో క్యూఆర్ కోడ్ వంటి విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు సామాజికాభివృద్ధికి చేస్తున్న సేవల గురించి వివరించారు. మరొక అతిథి ఉమాదేవి మాట్లాడుతూ ఇస్రో సంస్థ స్థాపించిన విక్రమ్ సారాభాయ్ దార్శనికత ద్వారానే భారత దేశ ప్రగతి నేడు అంతరిక్షానికి చేరిందని, నూతన ఆవిష్కరణ వైపు సాగుతుంటేనే సాంకేతికాభివృద్ధి సాధ్యమని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు దీక్షతో సడలిని పట్టుదలతో తమ లక్ష్యాలను సాధించాలని ఉద్బోధించారు. విజ్ఞానజ్యోతి ఉపాధ్యక్షులు కోడే దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రాచీన కాలంలోనే ఎన్నో రంగాల్లో అభివృద్ధి చెందిన మన దేశంలో మళ్లీ పలు రంగాల్లో అపారమైన అభివృద్ధి కనిపిస్తోందని, కలిసికట్టుగా పనిచేసే దృక్పథంతోనే మరింత అభివృద్ధి సాధ్యమని వివరించారు. కళాశాలలోని విద్యార్థి పురోగతి డీన్ డాక్టర్ వై.పద్మసాయి, సంచాలకులు డాక్టర్ బి చెన్నకేశవరావు, ప్రధానాధ్యాపకులు డాక్టర్ సి డి నాయుడు, ఎన్ఫీచో సమన్వయకర్త, విజె హబ్ మేనేజర్ డాక్టర్ చక్రవర్తుల కిరణ్ లు మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలని అందిపుచ్చుకొని, తగిన సాంకేతిక ఫలాలను పొందుతూ కళాశాలలో నవకల్పన కోసం కల్పించిన సౌకర్యాలను వాడుకుంటూ కేవలం ప్రాంగణ నియామకాలే కాక అంకుర సంస్థల స్థాపన వైపుకి అడుగులు వేయాలని సూచించారు. ఈ రెండు ఫెస్టులలో విద్యార్థులలో సృజన వెలికి తీసే పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ టెక్నికల్ సింపోజియం, ఆంత్రప్రెనార్షిప్ ఫెస్ట్ ల సావనీరులను ఈ సందర్భంగా విడుదల చేశారు. కళాశాలలోని నృత్యతరంగ్ శాస్త్రీయ నృత్య సమితి విద్యార్థులు స్వాగతం నృత్యంతో ఆహుతులను అలరించారు



# మన ఇల్లే మనకు ఆనందాల హరివిల్లు : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రేమను పంచుకోవడానికి, సంతోషంగా గడపడానికి, విశ్రాంతి తీసుకోవడానికి గృహం కంటే మంచి ప్రదేశం ఏదీ ఉండదని, మన ఇల్లే మనకు స్వర్గమని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మల్లంపేట్ లీఫ్ గేటెడ్ కమ్యూనిటీలో జరిగిన బాచుపల్లి 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజలు చేసిన ఎమ్మెల్సీ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎస్. ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃటి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు,తెలంగాణ రిజిస్ట్రేషన్ శాఖ చైర్మన్ డా. సయ్యద్ మజీదుల్లా ముజీబ్‌హుస్సేనీ గురువారం రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేకంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్కంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ విలేకరులతో మాట్లాడుతూ ఎల్లప్పుడు రిజిస్ట్రేషన్ శాఖ పక్షాన వారి అడుగుజాడల్లో నడుస్తామని, రాబోయే బంగారు తెలంగాణ అభివృద్ధిలో తమవంతు ఉద్యోగులు మరింత ఉత్సాహంతో పనిచేస్తారని ఆయన తెలిపారు.

## పోర్న్ నూడె చిత్రాలను డౌన్‌లోడ్ చేసి,మహిళల ఇన్‌స్టాగ్రామ్‌కు పంపి బ్లాక్‌మెయిల్ చేస్తున్న నిందితుడి అరెస్టు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనీలి చిత్రాలను డౌన్‌లౌడ్‌చేసి, వాటిలోనున్న ఫోటోలను మార్చి,తెలిసిన మహిళల ఇన్‌స్ట్రాగ్రామ్‌కు పంపించి,వారిని మానసికంగా ఇబ్బందులకు గురిచేయడమేగాక,వారిని డబ్బులను ఇవ్వాలంటూ బ్లాక్‌మెయిల్ చేస్తున్న ఓ నిందితుడిని నగర హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టుచేసి, గురువారం అతన్ని రిమాండ్‌కు పంపారు. ఈ కేసుకు సంబంధించి హైదరాబాద్ డి.డి. సి.సి.ఎస్. జాయింట్ కమీషనర్ డా. గజారావు భూపాల్ తెలిపిన వివరాల ప్రకారం.....నవంబరు,23వ తేదిన ఓ బాధిత మహిళా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో నీలి చిత్రాలను డౌన్‌లైడ్‌చేసి,వాటిలోనున్న ఫోటోలను మార్ఫింగ్‌చేసి,తన ఫోటోలను పంపించి, తనకు డబ్బులు ఇవ్వాలని,లేనిచో, మార్ఫింగ్ చేసిన ఫోటోలను పోర్న్ హబ్‌లో ఏక్కిస్తానంటూ బ్లాక్ చేస్తున్నట్లు నగర డి.డి.సి.సి.ఎస్. జాయింట్ కమీషనర్ కార్యాలయంలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును అందుకున్న పోలీసులు కేసును ఓ ఛాలెంజ్‌గా తీసుకుని,విచారణను చేపట్టారు. బాధిత మహిళా ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న సెల్‌ఫోన్‌పై నిఘా ఉంచి, ఏట్టకేలకు నిందితుడిని ఆచూకిని తెలుసుకున్నారని ఆయన చెప్పారు. బాధిత మహిళ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకు మార్ఫింగ్ చేసిన నీలి చిత్రాల ఫోటోలను పంపిన హుస్సేనీఆలంకు చెందిన మనీష్ వర్మను పట్టుకుని,అతనిమీద క్రైమ్ నెం 2674/2023 యు/సెక్షన్ 67ఎ ఐటి యాక్టు అండ యు/సెక్షన్ 345 (డి ),469,506,509 ఐపిసికింద కేసు నమోదు చేసి,అతన్ని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు జాయింట్ కమీషనర్ డా. గజారావు భూపాల్ తెలిపారు. ఈ దాడి కేసు సైబర్ క్రైమ్ డి.సి.పి. డి. కవిత పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ ఏ.సి.పి. డి. పద్మ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ పద్మ కేసును ధర్యాప్తు చేస్తున్నారు.

# చెత్త వేయకుండా ఎవరో దేశద్రోహి జాతీయ జెండాను వైర్ల నెట్‌కు కట్టాడు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅది సాక్షాత్తూ పాత నగరంలోని రాష్ట్ర హైకోర్టు గేట్ నెం.6 ఏదురుగానున్న రోడ్డు మార్గం. ఆ మార్గంలోనే ఓ ప్రార్థన మందిరంకు వెనుకవైపున రోడ్డు ,బర్రెల దొడ్డి సమీపంలోగల ప్రధాన రోడ్డు ప్రక్కన స్థానికులు తరచుగా చెత్తను పడవేస్తుండడంతో ఏవరో దేశద్రోహి ఏకంగా జాతీయ జెండాను ఆకుపచ్చ రంగు వైర్ల నేట్‌కు మధ్యలో జాతీయ జెండాను కట్టి ఉంచారు. ఆ దేశద్రోహి ఉద్దేశ్యం ఏమిటంటే,చెత్తను పడవేసే ప్రాంతంలో జాతీయ జెండాను ఉంచితే, ఏవరుకూడ మరోసారి ఈ ప్రాంతంలో చెత్తను వేయరనే గొప్ప ఆలోచనతోనే ఈ పనికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. అయినా చాలా మంది ప్రార్థన మందిరాల సమీపంలోగల గోడలకు దేవుడికి సంబంధించిన గుర్తులను వేస్తుంటారు. అయితే ఇక్కడమాత్రం అందుకు భిన్నంగా ఏకంగా జాతీయ పతాకం ప్రతిష్టను మంటగలిపేవిధంగా చెత్త వేయకుండ జాతీయ జెండాను వైర్ల జాలీకి కట్టి, రోడ్డుమీద నిలబెట్టి,జాతీయ పతాకాన్ని అగౌరవపరిచారు. అయినా స్వాతంత్ర్య దినోత్సవ స్వర్ణోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశ ప్రధాని నరేంద్ర మోడి గత ఏడాది ప్రతి ఇంటా జాతీయ పతకాన్ని ఏగురవేయాలని పిలుపు ఇవ్వడంతో, అప్పట్లో దేశ మంతటా జాతీయ పతాకాలు ఇళ్ళమీద నిత్యం రెపరెపలాడాయి. రాను రాను రాజు గుర్రం గాడిదగా మారినట్లుగానే, గత కొంత కాలంగా జాతీయ పతాకం నడి రోడ్లమీద,నడి బజార్లో గాలికి,వర్షాలకు ఏగిరిపోయి, వర్షానికి తడిసిపోయి అక్కడక్కడ పడిపోయినట్లు దర్శనమిచ్చాయి. భారీ జాతీయ పతాకాలను కొందరు చలికి కప్పుకోడానికికూడ వాడుకున్న దాఖలాలుకూడ ఉన్నాయి. గతంలో జాతీయ జెండాలు కేవలం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రోజు,గణతంత్ర దినోత్సవ రోజుల్లోనే అదికూడ సాయంత్రం 6.00 గంటలలోపే ఏగురవేసిన జాతీయ పతాకాలను ఏట్టి పరిస్థితుల్లోనే తొలగించే సాంప్రదాయం ఉండేది. దాంతో దేశ ప్రజలకుకూడ జాతీయ పతాకంపట్ల ఎంతో భయం ఉండేది. కాని గత ఏడాది కాలంనుంచి జాతీయ జెండాలకు తీవ్ర అవమానం కలుగుతున్నాయి. ఏది ఏమైనా భారత జాతీయ త్రివర్ణ పతాకం నడిరోడ్డుమీద చెత్తపడేయకుండా ఉండేందుకు జాతీయ జెండాలను ఏర్పాటు చేయడం ఎంతో సిగ్గుచేటు. పరిస్థితి ఇలాగే ఉంటే,రాబోవు కాలంలో జాతీయ జెండాలను మరింత అవమానం కలిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా భారతదేశ పౌరుల్లారా....

ఇప్పటికైనా జాతీయ పతకాలను అవమానకరంగా ఏక్కడ పడితే అక్కడే రోడ్లమీద, నిలువ నీడకోసం వాడకుండా,జాతీయ జెండాపట్ల దేశభక్తిని పెంపొందించుకోవల్సిన కనీస బాధ్యత ప్రతి పౌరుడిమీద ఉంది. భారతదేశంలో జాతీయ పతకాలు అవమానంపాలు కాకుండ ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం కఠినమైన చట్టాన్ని తీసుకువచ్చి,వాటిని ఎంతో పకడ్బందిగా అమలుచేస్తేనే, మరోసారి ఏవరుకూడ జాతీయ జెండాను అవమానపరిచేందుకు ఏలాంటి సాహసం చేయడానికి వీలు ఉండదు. ఇప్పటికే కొందరు మహానుభావులు పార్టీల ముసుగులో జాతీయ పతాకానికి సాల్యూట్ కొట్టనివారుకూడ దేశంలో కొందరు ఉండడం ఎంతో సిగ్గుచేటు. అందుకే కేంద్ర ప్రభుత్వం కొత్తగా జాతీయ జెండా ప్రతిష్టకు ఏలాంటి భంగంకలుగకుండా ఉండేందుకుగాను పకడ్బందిగా కఠినమైన చట్టాలను తీసుకురావల్సిన అవసరం ఎంతో ఉందని పలువురు స్వాతంత్ర్యసమరయోధులు, మేధావులు, దేశభక్తులు అభిప్రాయపడుతున్నారు.

# ఘనంగా వేమన గ్రంథాలయం శత వార్షికోత్సవం..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శ్రీవేమన ఆంధ్ర భాషానిలయం శతాబ్ది ఉత్సవాలు, జస్టిస్ కొండా మాధవరెడ్డి శతజయంతిసందర్భంగా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఏపీ కళాశాల ఆడిటోరియంలో జరిగింది.ముఖ్యఅతిథిగా హాజరైన కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ పుస్తకం మస్తకం అయితే గ్రంథంలో ఉన్న జ్ఞానాన్ని తెలుసుకుంటారని మనసు మురికిని పోగొట్టాలంటే మనసును జ్ఞానంతో పరశుద్ధం చేయాలన్నారు. అలాంటి జ్ఞానాన్ని గ్రంథాలు ఇస్తాయని అన్నారు. మహాకవి డా.సి.నా.రే బుక్ కల్చర్ తగ్గిపోయి లుక్ కల్చర్ పెరిగి పోయిందనేవారని కసిరెడ్డి ఉదహరించారు. సురవరం ప్రతాపరెడ్డి నాడు రెడ్డి హాస్టల్ గ్రంథాలయంలో ప్రభుత్వం నిషేదించిన'ద ఫస్ట్ వార్ ఆఫ్ ఇండ "పెండెన్స్'అనే గ్రంథాన్ని ఉంచారని తెలపారు.అక్షరాన్ని జ్ఞానంగా మార్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య. కే.రామచంద్రారెడ్డి సభాధ్యక్షత వహిం చారు. కరస్పాండెంట్ డాక్టర్ గౌతమి ,కొండ కుటుంబసభ్యులు,ఏవీ కళాశాల కార్యవర్గ సభ్యులు ,ఏవీ కళాశాల కార్యవర్గసభ్యులు, స్నాతకోత్తర సంచాలకులు డా.ఎం.భగవంత్‌రెడ్డి ,ప్రిన్సిపాల్ ఏవీ కళాశాల డాక్టర్ సీహెచ్ రాజలింగం,లా కళాశాల ప్రిన్సిపాల్ కే.జైపాల్‌రెడ్డి, సమన్వయ కర్తలు రవీందర్, ప్రతిభ,కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ చేగోని రవికుమార్ మాట్లాడుతూ తెలుగు ప్రజల భాష స్థితిగతుల గురించి గ్రంథాలయాలు ప్రారంభం కావడానికి దోహదమయ్యాయి..తెలుగు భాష ఉనికిని కోల్పోపతున్న సమయంలో ఐక్యత,నిజాంకు వ్యతిరేకంగా చేపట్టే చర్యలకు అనుగుణంగా గ్రంథాలయాలు ఏర్పడ్డాయని అన్నారు.1923 అక్టోబర్‌లో ప్రారంభమైన వేమన గ్రంథాలయం 40మంది సభ్యులతో కొండ వెంకట రంగారెడ్డి ప్రారంభించారని ప్రారంభించారని సభ్యులందరూ ప్రతినెల మూడవ శుక్రవారంవీధి వీధి తిరుగుతూ పుస్తకాలను ,చందాలను సేకరించేవారనిఅన్నారు.గ్రంథాలయ 40మంది సభ్యులతో 5గురు మహిళాసభ్యులు ఉండేవారని వారిలో చే కూరి లక్ష్మమ్మ తన గాజులను గ్రంథాలయానికి ఇచ్చారని చెప్పారు. అప్పటి పత్రికలైన మీజాన్,సుజాత వంటి పత్రికలు ఇప్పటికీ గ్రంథాలయంలో ఉన్నాయని అన్నారు.రాంచందర్ మాట్లాడుతూ కొండ వెంకట రంగారెడ్డి ప్రజాకవి వేమన సాహిత్యం పట్ల అభిమానంతో వేమన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారని ఏవీ విద్యాసంస్థల తో పాటు మెడికల్ కాలేజీ కూడా స్థాపించాలని అనుకున్నారని చెప్పారు. గ్రంథా లయంలో మహిళలకు ప్రత్యే వసతులు ఉన్నాయని అన్నారు. గ్రంథాలయాలు మానవులకు దీపాల వంటివని పేర్కొన్నారు. అయాచితం శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విముక్తి గురించి తెలుసుకోవడానికి తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన గ్రంథాలను చరిత్రకు సంబంధించిన గ్రంథాలను చదవాలని చెప్పారు.గూగుల్ సమాచారం హోటల్ భోజనం వంటిదని పుస్తక సమాచారం అమ్మభోజనమని వంటిదని అన్నారు.తెలంగాణ విముక్తపోరాటంలో గ్రంథా లయాలు చాలా తోడ్పడ్డాయని గ్రంథాలయాలపై దాడి జరుగుతున్న సమయంలో గ్రంథాలను తీసుకుని అడవికి వెళ్ళి కాపాడుకునేవారని అన్నారు.ఎం.లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు కమ్యూనిటీ సెంటర్ వంటివని అన్నారు .ఈనాటి గ్రంథాలయలలో ఆధునిక టెక్నాలజీ పెంచుకుని గ్రంథాలయాలు విద్యార్థులకు ఉపయోగపడేలా చూడాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# సీలింగ్ ఫ్యాన్ మార్కెట్‌లో బిఎల్‌డిసి ఫ్యాన్

### బ్లూ- కాలర్ ప్రొఫెషనల్స్‌కు నైపుణ్యం కల్పించాలని లక్ష్యం పెట్టుకున్న సంస్థ




హైదరాబాద్,(మేజర్ న్యూస్ ప్రతినిధి): భారతదేశంలోని బిఎల్ డిసి మార్గదర్శకులైన సూపర్ ఫ్యాన్, భారతదేశంలోని దక్షిణాది రాష్ట్రాల్లోని 3000 మంది బ్లూకాలర్ నిపుణుల నైపుణ్యాన్ని పెంపొందించడానికి కెపాసిటీ–బిల్డింగ్ వర్క్ షాప్ లను పరిచయం చేయడానికి సంపూర్ణ పరిశ్రమ–మొదటి చొరవను తీసుకుంది.బిఎల్ డిసి అభిమానుల కోసం విస్తరిస్తున్న మార్కెట్ డిమాండ్లను తీర్చడానికి, శ్రామిక శక్తి యొక్క నైపుణ్యాలను మెరుగుపరచడానికి వర్క్ షాప్ రూపొందించబడ్డాయని కంపెనీ ప్రకటించింది .బిఎల్ డిసి ఫ్యాన్ల నిర్వహణ,ఆపరేషన్ సర్వీసింగ్ లో అవసరమైన నైపుణ్యంతో సాంకేతికనిపుణులు /ఎలక్ట్రీషియన్లకు అవగాహన కల్పించడానికి, సూపర్ ఫ్యాన్ లోని బిఎల్ డిసి మోటార్ ఫ్యాన్ నిపుణుల మార్గదర్శక బృందం ద్వారా..ఈ కార్యక్రమం దశలవారీ విధానంలో నిర్వహించ బడుతుంది. భారతదేశపు మొట్టమొదటి సూపర్ ఎనర్జీ ఎఫిషియెంట్ సీలింగ్ ఫ్యాన్ ను ప్రారంభించి ,సీలింగ్ ఫ్యాన్ పరిశ్రమ లోని బిఎల్ డిసి విభాగం లో వృద్ధికి సంబంధించిన పర్యావరణ వ్యవస్థను రూపొందించింది. సూపర్ ఫ్యాన్ 11వ వార్షికోత్సవం నేపథ్యంలో ఈ కార్యక్రమం చేపట్టింది. బిఈఈ స్టార్ లేబులింగ్ తప్పనిసరి అయినందున మొత్తం భారతీయ సీలింగ్ ఫ్యాన్ మార్కెట్ లోని బిఎల్ డిసి ఫ్యాన్ సెగ్మెంట్ ఘాతాంక వృద్ధికి కట్టుబడి ఉంది. మోటార్–ఆధారిత ఫ్యాన్లు 5 స్టార్–రేటెడ్ కేటగిరీలో అందుబాటులో ఉన్న ఫ్యాన్లు మాత్రమే, అత్యుత్తమ పనితీరుతో పాటు వారి స్వంత పొదుపు కోసం మన పర్యావరణం పట్ల ఆందోళన కలిగించే శక్తి సామర్థ్య ఉపకరణం కోసం.. వినియోగదారుల మధ్య అనుబంధం క్రమంగా పెరగడం.అత్యుత్తమ ఎయిర్ డెలివరీ దీర్ఘకాలంలో శక్తి ఖర్చుల యొక్క అద్భుతమైన పొదుపుకారణం గా..మార్కెట్ లోని ఆటగాళ్ల సంఖ్య సాధారణ వాటి నుండి బిఎల్ డిసి అభిమానుల వైపు క్రమంగా ఆకర్షితులైన వినియోగదారుల సంఖ్య పెరిగింది. ది ఇంటర్నేషనల్ మార్కెట్ అనాలిసిస్ రీసెర్చ్ అండ్ కన్సల్టింగ్ గ్రూప్ (ఐఎంఎఆర్సి గ్రూప్) ప్రకారం భారతీయ బిఎల్ డిసి ఫ్యాన్ మార్కెట్ 2.6% శాతం సిఎజీఆర్ వద్ద పురోగమిస్తోంది. ఈ కార్యక్రమం బిఎల్ డిసి అభిమానుల యొక్క సరైన జ్ఞానంతో పరిశ్రమలోని ఎనేబుల్స్ (సాంకేతిక నిపుణులు)శక్తివంతం చేస్తుంది. తద్వారా వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్ కోసం నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్ ను నిర్ధారిస్తుందని.. వెర్సు డ్రైవ్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో సూపర్ ఫ్యాన్ యొక్క సిఈఓ డాక్టర్ మయూర్ సుందరరాజన్ అన్నారు.

# 25 నుంచి హెచ్ పి ఎస్ స్టార్ట్ ఎక్స్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ సమ్మిట్

బంజారాహిల్స్, మేజర్‌న్యూస్ ః హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 25 నుంచి రెండు రోజులపాటు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ స్టార్ట్ ఎక్స్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సొసైటీ ప్రెసిడెంట్ గుస్తీ జే నోరియా మాట్లాడుతూ.. బేగంపేట్ లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నిర్వహించే రెండు రోజుల స్టార్టప్ సమ్మిట్లో పూర్వ విద్యార్థుల స్టార్టప్లకు మెటా, యూట్యూబ్, స్విగ్గి మెంటార్ చేయనున్నారని తెలిపారు. ఈవెంట్ 300 కంటే ఎక్కువ వ్యవస్థాపకులను కలిగి ఉండి30 స్టార్టప్లను హైలైట్ చేస్తుందని అన్నారు. 25 స్పీకర్ల నుండి ప్రెజెంటేషన్లను కలిగి వుంది 10 పిచ్లను ప్రదర్శిస్తుందని తెలిపారు. 2000 మందికి పైగా ఈ కార్యక్రమానికి హాజరవుతారని అన్నారు.వినూత్న పరిష్కారాల ద్వారా విజయవంతమైన, ప్రభావవంతమైన వెంచర్లకు అవసరమైన సాధనాలను అందిస్తూ అంతర్దృష్టులతో పారిశ్రామికవేత్తలు, విద్యార్థులను శక్తివంతం చేయడానికి మాస్టర్క్లాస్లను కూడా ఈ శిఖరాగ్ర సదస్సులో ఉన్నాయని అన్నారు. సృజనాత్మక సమస్య పరిష్కార పద్ధతుల ద్వారా తాదాత్మ్యం, సహకారం, ఆలోచనలను రూపొందించడం వంటివి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఐదు నిమిషాల స్పీడ్ నెట్వర్కింగ్ సర్కిల్ విభిన్న రంగాలకు చెందిన మెంటార్లు, ఆలోచనా నాయకులకు ఆలోచనలను ఇచ్చిపుచ్చుకోవడానికి ఔత్సాహిక ఈగల్స్ జతకట్టడానికి హెచ్ పి ఎస్ కమ్యూనిటీకి అందించడానికి, భవిష్యత్ విజయ గాథలకు దోహదపడేలా వారిని ప్రేరేపించడానికి సహాయపడుతుందని తెలిపారు. సర్కిల్లు వ్యవస్థాపకత, ప్రదర్శన కళలు మరియు సాంకేతికతకు అంకితం చేయబడతాయని అన్నారు.



అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# వరంగల్లోని మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పిటల్లో నోవో నార్డిస్క్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ 10వ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలోని పిల్లలలో టైప్ 1 మధుమేహం (టి 1 డి) నిర్వహణలో తన నిబద్ధతకు మరో కలికి తురాయిని జోడించింది నోవో నార్డిస్క్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (న్నెఫ్). ఇది నోవో నార్డిస్క్ ఇండియా స్థాపించిన ప్రభుత్వేతర సంస్థ. తెలంగాణ ప్రభుత్వం సహకారంతో ఇది మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పిటల్లో 10వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేసింది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో సన్నిహిత భాగ స్వామ్యంతో ప్రతిష్టాత్మకమైన వైద్య కళాశాలల నుండి పనిచేసే సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా టి1డి తో నివ సించే వ్యక్తుల కోసం న్నెఫ్ సుస్థిరమైన సంరక్షణకు మద్దతునిస్తోంది. ఈ నేపథ్యంలో, న్నెఫ్ క్రమక్రమంగా ప్రత్యే కమైన సీఓఈలను భారతదేశవ్యాప్తంగా అభివృద్ధి చేసింది. సామర్థ్యాన్ని పెంపొందించే తక్షణ అవసరాన్ని తీరుస్తుంది. ఇది సంప్రదింపుల కోసం ప్రత్యేక డైటీషియన్, రెగ్యు లర్ హెల్త్ చెకప్ల కోసం డాక్టర్లు, డయాబెటిస్ మానిటరింగ్, లేబొరేటరీ పరీక్షలు మరియు మొత్తం టి1డి కేర్ ఎకో సిస్టమ్ను బలోపేతం చేసే ప్రయత్నాలతో సహా అనేక సేవల ద్వారా సంపూర్ణ సంరక్షణను అందిస్తుంది. ఈ కేంద్రం ఏర్పాటును ప్రశంసిస్తూ, నోవో నార్డిస్క్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ విక్రాంత్ శ్రోత్రియ మాట్లాడుతూ వరంగల్లో మా 10వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ప్రారంభించడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఇటీవల జరిపిన ఒక అధ్యయనం ప్రకారం, భారతదేశంలో సుమారు 101 మిలియన్ల మంది మధుమేహంతో జీవిస్తున్నారు మరియు మరో 136 మిలియన్ల మంది ప్రజలు ప్రీ–డయాబెటిస్ దశలో ఉన్నారు. దేశంలో మధు మేహం యొక్క మెరుగైన నిర్వహణ కోసం మేం ప్రభుత్వ సంస్థలు, ఆరోగ్య అధికారులు, విధాన రూపకర్తలతో సహకారాన్ని చురుకుగా ప్రోత్సహిస్తున్నాం. ఈ సహకారం శక్తి, సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా యాక్సెసి బిలిటీని మెరుగుపరచాలనే మా ఆశయానికి అనుగుణంగా ఉంటుంది. మేం ఆరోగ్య సంరక్షణ నైపుణ్యాన్ని పెంపొందించడానికి, భారతదేశంలో మధుమేహ సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నాం అని అన్నారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ మెమోరియల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వి చంద్రశేఖర్ ఎన్ఎన్ ఈఎఫ్కు కృతజ్ఞతలు తెలువుతూ, టైప్ 1 డయాబెటిస్తో బాధపడుతున్న వారికి నాణ్యమైన వైద్యం అం దించడానికి మరియు ఇన్స్టిట్యూట్లో అందుబాటులో ఉన్న ఇంటిగ్రేటెడ్ కేర్ నుంచి ప్రయోజనం పొందేం దుకు ఏర్పాటు చేయబడిన ఈ ప్రత్యేక క్లినిక్ గురించి వరంగల్ ప్రజలు తెలుసుకోవాలని మేం కోరుకుంటున్నాం.

# పారిశుద్ధ్య కార్మికులకు సంరక్షణ కిట్లను పంచిన కార్పొరేటర్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: హస్తినాపురం డివిజన్ వార్డ్ కార్యాలయంలో కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ కార్మికుల సంరక్షణ కొరకు వారికి ఉపయోగపడే వస్తువులను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కార్పొరేషన్ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని, ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని రానున్న రోజుల్లో వారి సంక్షేమానికి కృషి చేస్తానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పారిశుధ్య కార్మికులు స్థానిక నాయకులు రామచంద్రనాయక్ ,పోగుల నరసింహ ,సతీష్ గౌడ్, భానుత్ శ్రీనివాస్ నాయక్ ,కప్పురా నాయక్, భవాని ,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనూ కబ్జాలేనా...

▶▶ తహసీల్దార్ అశోక్ కుమార్ హస్తంతో అక్రమ నిర్మాణాలు ▶▶ అసైన్డ్ భూములు కొనుగోలు చేసిన నిర్మాణాలు చేపట్టిన చర్యలు తప్పవని తెలిసి ప్రభుత్వానికి సవాల్ విసురుతున్న భూ కబ్జాదారులు ▶▶ ఎస్సీ ఎస్టీ సాగు భూములు కొనుగోలు చేసినందుకు మాజీ మంత్రి మల్లారెడ్డిపై కేసు నమోదు అయిన వ్యవహారం తెలిసిందే ▶▶ అయినా మాకేంటి అంటున్న తహసీల్దార్ భూకబ్జాదారుడు ▶▶ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండల పరిధిలోని సర్వేనెంబర్ 316లో ఉన్న సాగు భూములలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు వాటికి తోడు కరెంటు మీటర్లు








సిటీ క్రైమ్ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం లో ఉన్న బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద మధ్య తరగతి ప్రజలంతా కూడా రాష్టం అభివృఎద్ధి చెందాలి మార్పు రావాలని కోరుకున్నారు. అలా కోరుకున్న ప్రజల కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుంది పార్టీ కన్న కలలను కాలరాస్తున్న తహసిల్దార్. ఇక పూర్తి వివరాల్లోకి వెళ్తే మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని రాంపల్లి గ్రామపంచాయతీకి అతి సమీపంలో ఉండే పాడు భూములను కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్న కేటుగాళ్లు.. ప్రభుత్వ నియమనిబంధనలు ఉలంగిస్తూ నూతన ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్న తహసిల్దార్ పై అక్రమాలు చేస్తూ లక్షల కోట్ల రూపాయలు దోచుకుంటున్న రియాల్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజాదర్బార్లో ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు ఏదేమైనాప్పటికీ ప్రభుత్వ అసైన్డ్ భూములలో కేవలం సాగు మాత్రమే చేసుకోవాలి అంతేకానీ కొంతమంది అధికారులను అడ్డం పెట్టుకొని అడ్డదారుల్లో వెళుతూ అక్రమ నిర్మాణాలు చేస్తూ అడ్డంగా సూర్య పత్రికకు దొరికాడు,, రాంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉండే 316 సర్వేనెంబర్ కి సంబంధించి పూర్తి స్థలమంత కూడా ప్రభుత్వ స్థలమే స్థలంలో అధికారులను మేనేజ్ చేస్తూ నన్ను ఆపేది ఎవరు అంటూ నిర్మాణాలు చేస్తున్న భూభాకాసురులు. ఇదే అంశంపై స్థానిక కీసర తాసిల్దార్ వివరణ కోరేందుకు సూర్య పత్రిక ప్రయత్నించగా తహసిల్దార్ అందుబాటులోకి రాలేదు. ప్రభుత్వ స్థలంలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు పక్క ప్రభుత్వ స్థలమంటూ ధరణి పోర్టల్లో చూపిస్తున్న పట్టాదారు పాస్ బుక్

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

## పార్టీ కార్యకర్తలతో జగదీశ్వర్ గౌడ్ సమీక్ష సమావేశం





గచ్చిబౌలి, మేజర్ న్యూస్ : బూత్ స్థాయి నుంచే ప్రతి ఒక్కరూ కష్టపడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృాఎషి చేయాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు .గురువారం గచ్చిబౌలిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆయా డివిజన్ ల బూత్ కమిటీ సభ్యులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రపభ్రుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని సూచించారు. శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా కష్టపడాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి. సురేందర్, రాధాకృా ఎష్ణ, రాజు, వెంకటేష్, అనిల్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేశవ నగర్ లో పర్యటించిన జగదీశ్వర్ గౌడ్....

గచ్చిబౌలిలోని కేశవనగర్ జగదీశ్వర్ గౌడ్ పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేశవనగర్ బస్తీ వాసుల ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్, కరెంట్ మీటర్లు వచ్చేలా కృాఎషి చేస్తామని బస్తీ వాసులకు జగదీశ్వర్ గౌడ్ హామీ ఇచ్చారు.




# వైభవంగా అయ్యప్ప పడిపూజ

- హాజరైన ఉప్పల శ్రీనివాస్ గుప్త



హయత్ నగర్ మేజర్ న్యూస్;మన్సూరాబాద్ లోని రాఘవేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో 18వ అయ్యప్ప స్వామి మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోటూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, కిరణ్ కుమార్ యాదవ్, నాగోల్ యాదవ సంఘం సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.





# అక్రమ నిర్మాణాలకు నిలయంగా మారిన సీతాఫలమండి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అక్రమ నిర్మాణాలకు నిలయంగా మారిన సీతాఫలమండి డివిజన్‌లో కుట్టి వెల్లోడి ఆసుపత్రి వెనుకాల వీధిలో పరిమితులను మించి నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఎక్కడ చూసినా పరిమితులను మించిన నిర్మాణాలు లేకుంటే అక్రమ నిర్మాణాలు అధికారులకు ఎవ్వరు ఫిర్యాదు చేసినా దొంగ సాకులు చెప్పి తప్పుకుంటున్న అధికారులు లేకుంటే ఏ అధికారిని అడిగిన ఆ నాయకుడు చెప్పాడు అంటూ ఫిర్యాదు దారులను బెదరకొడుతూ నిర్మాణదారుల దగ్గర మాత్రం భారీగా డబ్బులు దండుకుంటున్న అధికారులు ఉన్నతాధికారులు మాత్రం ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుంటే జీహెచ్‌ఎంసి కమీషనర్ కు ఫిర్యాదు చేస్తామని స్థానికులు అంటున్నారు.

# ఫార్మాసిటిని తరలించడం హర్షించదగ్గ విషయం

జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి





కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 14): కందుకూరు, యాచారం మండలాలో గత ప్రభుత్వం ఏర్పాటు చేయదలుచుకున్న ఫార్మాసిటిని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో రద్దు చేయాలనడం హర్షించ దగ్గవిషయమని రాష్ట్ర ప్రచారకమిటి కార్యవర్గ సభ్యులు, రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఫార్మాసిటిని రద్దు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో గురువారం కందుకూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణనాయక్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషే చేసి, మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. హైద్రాబాద్‌కు చేరువలో పర్యావరణం కలుషితం కాకూడదని, పర్యావరణ రహితమైన మేగా టౌన్‌షిప్ నిర్మాణానికి ప్రణాళిక రూపొందిందడం ఈప్రాతం త్వరిగతగతిన అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారకమిటి సభ్యులు సరికొండ మల్లేష్, వైస్ఎంపీపీ గంగుల శమంతప్రభాకర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ సరికొండ పాండు, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి ఎండి.అఫ్జల్‌బేగ్, మండల ఉపాధ్యక్షులు సయ్యద్ అజీజ్, నాయకులు సత్యనారాయణ, రాణా ప్రతాప్‌రెడ్డి, సులేమాన్, వెంట్రామ్‌రెడ్డి, నర్సింహచారీ, సరికొండ జగన్, ఎగ్గిడి కృష్ణ, వినోద్ చారీ, వరికుప్పల బాబు, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, బుక్క పాండురంగారెడ్డి, నర్సింహ, సౌడపు వెంకటేష్ గౌడ్, పిరాటి సిద్దేశ్వర్ గౌడ్,బొక్క సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

★ మీర్కాన్‌పేట్‌లో పార్మాసిటి రద్దుతో హర్షానికేతనాలు వ్యక్తం అయ్యాయి. గురువారం మాజీ సర్పంచ్ దేరంగుల నర్సింహ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఫార్మాసిటి రద్దు చేయాలని గత ప్రభుత్వానికి వేడుకున్న స్పందించలేదని, సీఎం రేవంత్‌రెడ్డి గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు ఈ ప్రాంత ప్రజలు ఋణపడి ఉంటారని అన్నారు.కార్యక్రమంలో మదన్‌పాల్‌రెడ్డి,వెంకటేష్, జగదీష్ బాబు, మధుసుధన్‌రెడ్డి,కె.నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

★ఫార్మాసిటిని తర లించడం హరిషంచదగ్గ విషయమని సీపీఎం నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి హైద్రాబాద్‌కు సమీపంలో కలుషితమైన ఫార్మాసిటిని హైద్రాబాద్‌కు దూరంగా పెట్టాలని, దాని స్థానంలో మెగా టౌన్ షిప్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం సీఎం ఈ ప్రాంత ప్రజల తరుపును కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సీపీఎం కమిటీ సభ్యులు దుబ్బాక రామ్‌చందర్, మండల కార్యదర్శి బి.శ్రీనివాస్,ఎ.కుమార్, బి.బాల్‌రాజ్, చంద్, నర్సింహ, ఎం.నర్సింహ, ఆర్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శంకర్



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14): తెలంగాణ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎంపికైన వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్‌ను గురువారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ సామాన్య పేద కుటుంబానికి చెందిన గడ్డం ప్రసాద్ ఎంపిటిసి స్థాయి నుండి అంచెలంచెలుగా శాసనసభాధిపతి స్థాయికి ఎదగడం పేదలందరికి గర్వకారణమన్నారు. పేద దళిత కుటుంబానికి చెందిన గడ్డం ప్రసాద్‌ను శాసనసభ స్పీకర్‌గా చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ఆయన పేర్కొన్నారు.పేద కుటుంబానికి చెందిన తనపై నియోజకవర్గ ప్రజలందరు అపార ప్రేమాభిమానాలు చూపి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు సర్వదా కృతజ్ఞుడనై ఉంటూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, తాండాల అభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తానని వీర్లపల్లి పేర్కొన్నారు.

## స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 14) ః తెలంగాణ రాష్ట్ర 3వ శాసన సభ స్పీకర్‌గా ఎన్నికైన వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌కు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య శుభాకాంక్షలు తెలియ జేశారు. తనతో ఉన్న అనుభావాన్ని, స్నేహాన్ని గుర్తు చేశారు. తాము పవిత్ర స్నేహితులమని, ఒకటే సారి ఎంపీటీసీగా ఎన్నికై ఎంపీపీగా కూడా ఎన్నికయ్యామని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. గతంలో వికారాబాద్ ఎమ్మెల్యే టికెట్ కోసం 4సార్లు తాము పోటి పడ్డామని, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్ తమకు సర్ధిచెప్పారని గుర్తు చేశారు. ఒకే బైక్‌పై మేమిద్దరం వెళ్లి నామినేషన్ వేసిన విషయాన్ని గుర్తు చేశారు. అత్యున్నత పదవిలో నా మిత్రుడు ఉండడం చాలా గర్వంగా ఉందని తెలిపారు.

# పేద విశ్వబ్రాహ్మణ విద్యార్థుల అభివృద్ధికై కృషి : తోలేటి శ్రీకాంత్





విజయవాడ, మేజర్ న్యూస్: విజయవాడ సత్యనారాయణ పురం,అబ్బూరి వారి వీధిలో ఉన్న బ్రహ్మశ్రీ టేకి నరసింహాచార్యులు ఎడ్యుకేషన్ ట్రస్ట్ (దేవాదాయ ధర్మాదాయ శాఖ)విజయవాడ విశ్వబ్రాహ్మణ సంఘం వారి నిర్వహణలో ఉన్న 367 గజాల స్థలం కొంత కాలంగా ఇతరుల ఆక్రమణలో ఉన్న స్థలాన్ని విజయవాడ విశ్వబ్రాహ్మణ సంఘం కోర్టులో గెలిచి గురువారం కోర్టు ఆదేశాల మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో స్వాధీన పరిచుకున్నారు. స్థలాన్ని పరిశీలించి స్వాధీన పత్రాలను విజయవాడ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గొర్తి శ్రీనివాస చక్రవర్తికి జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ శాంతి, ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ లు అందచేశారు. ఈ సందర్భంగా చైర్మన్ తోలేటి శ్రీకాంత్ మాట్లాడుతూ పేద విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు విధ్యా అభివృఎద్ధి కోసం మహా విద్యా దాత బ్రహ్మశ్రీ టేకి నరసింహచార్యులు అశ యాలకు అనుగుణంగా త్వరలో నిర్మాణం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన స్థానిక శాసనసభ్యులు మల్లాది విష్ణు, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ లీగల్ కౌన్సిల్ సభ్యులు యల్. యల్. యన్ ,ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ అనురాధ,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం మహిళా అధ్యక్షురాలు కల్లూరి శ్రీవాణి ,రాష్ట్ర నాయకులు కుప్పిలి సత్యనారాయణ,జవ్వాది సుధీర్,నగర సంఘం నాయకులు పేదప్రోలు బ్రహ్మం,పాలడుగు శివ,చేబ్రోలు నాగేశ్వరావు, ధనాలకోట శేఖర్ బాబు,సున్నపు వీరభద్రా చారి,కోసూరి రమేష్,సత్యవతి,బ్రమరాంభ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 14 :

ఆమనగల్లు మండలంలోని పోలేపల్లి గ్రామ పంచాయతీలో గౌని ముత్యాలు గౌడ్ మృాఎతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎంపిటిసి దోనాదుల కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## సుహాసిని నీ తెలంగాణ టిడిపి అధ్యక్షురాలిగా నియమించాలి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 14 : తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా నందమూరి సుహాసిని నియమించాలని ఆమె ఆ పదవికి అన్ని రకాలుగా అర్హురాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు పరమేష్ అన్నారు. గురువారం ఇక్కడ ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని ఆమె స్వగృాఎహంలో సుహాసినిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ కి లక్షలాదిమంది కార్యకర్తలు అభిమానులు ఉన్నారని ప్రస్తుత తరుణంలో పార్టీ బలోపేతం కోసం నందమూరి వంశానికి చెందిన ఆమెకు ఉన్నత స్థాయి పార్టీలో పదవి ఇస్తే తెలంగాణలో టిడిపి మరింత బలోపేతం అవుతుందన్నారు. నందమూరి వంశంపై పార్టీ కార్యకర్తలకు అభిమానులకు నాయకులకు పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండే సుహాసిని కి మద్దతుగా తామంతా పార్టీ బలోపేతానికి కృాఎషి చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు మెరుగైన స్థానంలో గెలుపొందుతారన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కార్యకర్తల అభీష్టం మేరకు ఆమెను అధ్యక్షురాలిగా నియమించాలని పరమేష్ విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర మంత్రులను కలిసిన రాయికంటి కృష్ణారెడ్డి



కొందుర్గు, మేజర్ న్యూస్ ( డిసెంబర్14 ) : తెలంగాణ రాష్ట్ర మంత్రులను కలిసిన కృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని చిన్న ఉమ్మెంతాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాయికంటి కృష్ణారెడ్డిఉప ముఖ్యమంత్రి మళ్ళు భట్టి విక్రమార్క ఇరిగేషన్ అండ్ సివిల్ సప్లయ్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఐటి శాఖమంత్రి శ్రీదర్‌బాబు, రవాణ శాఖమంత్రి పొన్నమ్ ప్రభాకర్, మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కలను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా రాయికంటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర మంత్రులు సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు హామీలను విజయవంతంగా అమలు చేసి మంచి సుపరిచితమైన పరిపాలన అందిస్తారని దీమా వ్యక్తం చేశారు.